తయారీ రంగం.. పారిశ్రామికాభివృద్ధికి ఊతం

ఒక దేశం సంపూర్ణ అభివృద్ధి చెందాలంటే పేదలకు, వెనుకబడిన వర్గాలకు విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు అందాలి. అప్పుడే వారిని ఉద్ధరించినట్లు. వారికి సామాజిక న్యాయం జరిగినట్లవుతుంది. ఇవే ప్రభుత్వ ప్రాథమిక లక్ష్యాలుగా ఉండాల్సిన ప్రాముఖ్యత ఎంతో ఉంది. ఎంచుకున్న లక్ష్యాలను వంద శాతం నెరవేర్చేలా ప్రభుత్వాలు కృషి చేస్తేనే సార్థకత. ఈ క్రమంలో బడ్జెట్ శాచురేషన్ విధానం, మానవ వనరుల అభివృద్ధి, శ్రామిక శక్తిలో మహిళల భాగస్వామ్యం తదితర వివరాలు సంక్షిప్తంగా..

గ్రూప్ 1 ప్రత్యేకం
జనరల్ ఎస్సే

సమ్మిళిత మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం

- సమ్మిళిత మానవ వనరుల అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడో ప్రాధాన్య అంశం ఈ దార్శనికతకు కేంద్ర బిందువు. వివిధ ప్రభుత్వ పథకాల కింద అర్హులైన వారందరినీ పరిగణనలోకి తీసుకోవడమే లక్ష్యంగా బడ్జెట్ శాచురేషన్ విధానాన్ని అవలంబిస్తుంది. ఈ విధానం సమగ్ర కవరేజీని నిర్ధారించి సంక్షేమ కార్యక్రమాల ప్రభావానికి చరిత్రాత్మకంగా ఆటంకం కలిగించిన మినహాయింపు దోషాలను తొలగిస్తుంది.
- 2023-24 ఆర్థిక సర్వే వికసిత్ భారత్ బడ్జెట్ 2024 ప్రాధాన్యత 3లను అనుసంధానిస్తూ లోతైన విశ్లేషణను అందిస్తుంది. ఆర్థిక వృద్ధికి తోడ్పటానికి బలమైన సామాజిక మౌలిక సదుపాయాల అవసరాన్ని ఇది నొక్కి చెబుతుంది.
- ఆరోగ్యం, విద్య, డిజిటల్ సాధికారతతో సహా సామాజిక పురోగతితో పాటు సుస్థిర ఆర్థిక వృద్ధి ఉండాలని సర్వే పేర్కొంది.
- పెరుగుతున్న ఫార్మలైజేషన్, నైపుణ్యాభివృద్ధి వల్ల భారత ఉపాధి రంగ రూపురేఖలు మారిపోతున్నాయని సర్వే అంచనా వేసింది. **ఉదా:** ఈపీఎఫ్‌వో సభ్యత్వం 2015 ఆర్థిక సంవత్సరం, 2024 ఆర్థిక సంవత్సరం మధ్య 8.4 శాతం సీఏజీఆర్ పెరిగింది. ఇది పెరిగిన అధికారిక ఉపాధిని ప్రతిబింబిస్తుంది.
- నిర్మాణాత్మక సంస్కరణలు కొనసాగితే భారత జీడీపీ వార్షికంగా 7 శాతం లేదా అంతకంటే ఎక్కువ రేటుతో వృద్ధి చెందుతుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. ఈ వృద్ధి కోట్ల ప్రజలను పేదరికం నుంచి బయట పడేస్తుందని, దేశవ్యాప్తంగా జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు.
- 2024 బడ్జెట్‌లో విద్య, ఉపాధి, నైపుణ్య కార్యక్రమాలకు రూ.1.48 లక్షల కోట్లు కేటాయించారు. సమాజంలోని వెనకబడిన వర్గాల శ్రామిక శక్తి సామర్థ్యాలను పెంచడం పట్ల ప్రభుత్వ నిబద్ధతను ఈ కేటాయింపు తెలియజేస్తుంది.
- 'ఐదు సంవత్సరాల కాలంలో 4.1 కోట్ల మంది యువతకు ఉపాధి, నైపుణ్యం ఇతర అవకాశాలను సులభతరం చేయడానికి ఐదు పథకాలు, కార్యక్రమాలతో కూడిన ప్రధానమంత్రి ప్యాకేజీని రూ.2 లక్షల కోట్ల కేంద్ర వ్యయంతో ప్రకటించడం సంతోషంగా ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో పేర్కొన్నారు.

విద్య, నైపుణ్య కార్యక్రమాలు

- వెయ్యి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్ (ఐటీఐ)లను హబ్ అండ్ స్పోక్ అరేంజ్‌మెంట్స్‌గా అప్‌గ్రేడ్ చేయడానికి ఐదేళ్లలో రూ.60,000 కోట్లు కేటాయించడం బడ్జెట్‌లో అత్యంత పరివర్తనాత్మక ప్రకటనల్లో ఒకటి.
- అప్‌గ్రేడ్ చేసిన ఐటీఐలు తమ పాఠ్యాంశాలను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతాయని, 20 లక్షల మంది యువతకు సంబంధిత, ఉపాధి నైపుణ్యాలతో నైపుణ్యం లభిస్తుందని తెలిపారు.
- ఆర్థిక ఉత్పాదకత, పోటీతత్వానికి కీలకమైన అడ్డంకి అయిన దేశ శ్రామిక శక్తిలో నైపుణ్యాల అంతరాన్ని ఈ చొరవ పరిష్కరిస్తుంది.
- ప్రభుత్వ గ్యారంటీలతో రూ.7.5 లక్షల వరకు రుణాలు అందించే సవరించిన మోడల్ స్కిల్ లోన్ పథకాన్ని కూడా బడ్జెట్‌లో ప్రవేశపెట్టారు. ఏటా 25,000 మంది విద్యార్థులు ఆర్థిక భారం లేకుండా వృత్తి విద్యా శిక్షణను అభ్యసించేందుకు ఈ చర్య దోహదపడుతుంది.
- రూ.10 లక్షల వరకు విద్యా రుణాలను 3 శాతం వార్షిక వడ్డీ రాయితీతో అందిస్తారు. ఇది ప్రతి సంవత్సరం లక్ష మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరుస్తుంది.
- నాణ్యమైన విద్య, శిక్షణకు ప్రాప్యతను ప్రజాస్వామ్యీకరించడానికి, ఆర్థిక అవకాశాలు అందరికీ అందుబాటులో ఉండే సమ్మిళిత వృద్ధి వాతావరణాన్ని పెంపొందించడానికి ఈ ఆర్థిక మద్దతు యంత్రాంగాలు రూపొందాయి.

ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు

- ఐదేళ్లలో రూ.2 లక్షల కోట్ల కేంద్ర వ్యయంతో మూడు ఉపాధి ఆధారిత ప్రోత్సాహక పథకాలను బడ్జెట్‌లో పొందుపరిచారు. ఈ పథకాలు కార్మిక మార్కెట్‌లో నిర్దిష్ట అవసరాలను తీరుస్తాయి.
- స్కీమ్ 'ఎ' ఫస్ట్ మర్స్: ఈ స్కీమ్ వల్ల మొదటిసారి ఉద్యోగంలో చేరేవారికి నెలకు రూ.15,000 వరకు వేతన రాయితీ లభిస్తుంది. 2.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూర్చే ఈ కార్యక్రమం విద్య, ఉపాధికి మధ్య కీలకమైన వారధిగా కొత్త కార్మికుల ప్రవేశాన్ని సులభతరం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది.
- **స్కీమ్ 'బి':** 30 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించడం, ఆర్థిక వృద్ధికి కీలకమైన రంగంలో బలమైన ఉద్యోగ కల్పనను ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. తయారీ రంగంపై దృష్టి సారించడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి కల్పనకు, పారిశ్రామికాభివృద్ధికి ఊతమిచ్చే సామర్థ్యమున్న ఈ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుంది.
- **స్కీమ్ 'సి':** యజమానులకు మద్దతు -కొత్తగా ఉద్యోగంలో చేరి నెలకు రూ.లక్ష కంటే తక్కువ సంపాదించే వారికి యజమానుల వాటా నెలకు రూ.3000 వరకు ఈపీఎఫ్‌వో వాటాను తిరిగి చెల్లిస్తుంది. వివిధ రంగాల్లో 50 లక్షల కొత్త ఉద్యోగాల సృష్టిని ప్రోత్సహించడం, విస్తృత ఆధారిత ఉపాధి వృద్ధికి తోడ్పడటం, యజమానులు తమ శ్రామిక శక్తిని విస్తరించడానికి అడ్డంకులను తగ్గించడం దీని లక్ష్యం.

సామాజిక న్యాయం

- సామాజిక న్యాయం మానవ వనరుల అభివృద్ధిలో అంతర్భాగం. సామాజిక న్యాయంపై బడ్జెట్ దృష్టి సారించడం ద్వారా సమాజంలోని అన్ని వర్గాలకు, ముఖ్యంగా అణగారిన వర్గాలకు ఆర్థిక వృద్ధి ప్రయోజనం చేకూర్చేలా చూడాలి.

సంతృప్త విధానం

- వివిధ ప్రభుత్వ పథకాల కింద అర్హులైన వారందరినీ కవర్ చేయడమే లక్ష్యంగా బడ్జెట్ శాచురేషన్ విధానాన్ని అవలంబిస్తుంది. సమగ్ర కవరేజీని నిర్ధారించి, సంక్షేమ కార్యక్రమాల ప్రభావానికి చరిత్రాత్మకంగా ఆటంకం కలిగించిన మినహాయింపు దోషాలను తొలగిస్తుంది.
- ప్రజలకు ఉచిత ఆహార ధాన్యాలను అందించే పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ఈ విధానానికి ఉదాహరణ. అర్హులైన వారికి అభివృద్ధి ప్రయోజనాలను పంచుకునే సమానమైన సమాజాన్ని సృష్టించడం సంతృప్త విధానం లక్ష్యం.

మహిళల నేతృత్వంలో అభివృద్ధి

- మహిళా సాధికారత సామాజిక న్యాయానికి మూల స్తంభం. బాలికలు, మహిళలకు లబ్ధి చేకూర్చే పథకాలకు బడ్జెట్‌లో రూ.3 లక్షల కోట్లకు పైగా కేటాయించారు. వర్కింగ్ హాస్టళ్లు, క్రెచ్‌లు, మహిళా నిర్దిష్ట నైపుణ్య కార్యక్రమాల వంటివి శ్రామికశక్తిలో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నాయి.
- మహిళా స్వయం సహాయక బృందాల కోసం మార్కెట్‌లో ప్రవేశించే మార్గాలు ఏర్పాటు చేసి మహిళా పారిశ్రామికవేత్తలకు మరింత మద్దతు ఇస్తుంది.
- సమ్మిళిత ఆర్థిక వృద్ధిని ప్రోత్సహిస్తుంది. ఆర్థిక వ్యవస్థలో మహిళల భాగస్వామ్యానికి అడ్డంకులను తొలగించడం ద్వారా ప్రభుత్వం సమ్మిళిత, శ్రామిక శక్తిని పెంపొందిస్తుంది.

గిరిజన సంక్షేమం

- పీఎం జన జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ గిరిజన వర్గాల సామాజిక ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడమే లక్ష్యంగా పెట్టుకుంది. 63,000 గ్రామాల్లో ఐదు కోట్ల గిరిజన ప్రజలకు ప్రయోజనం చేకూర్చడానికి ఉద్దేశించిన ఈ కార్యక్రమం సమగ్ర అభివృద్ధిని నిర్ధారించడానికి సంతృప్త విధానాన్ని అవలంబిస్తుంది.
- విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఆర్థిక అవకాశాలపై దృష్టి సారిస్తూ ఈ కార్యక్రమం గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న ప్రత్యేక సవాళ్లను పరిష్కరిస్తుంది.
- గిరిజన వర్గాలకు మద్దతును అందించడం ద్వారా సమాజంలోని అత్యంత అణగారిన వర్గాలను ఉద్ధరించడం, వారు కూడా భారతదేశ అభివృద్ధి నుంచి ప్రయోజనం పొందేలా చూడటం ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

సంభావ్య ప్రభావం

- విద్య, నైపుణ్యం, ఉపాధిపై పెట్టుబడి పెట్టడం ద్వారా సమర్థవంతమైన, పోటీతత్వం కలిగిన శ్రామిక శక్తిని సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఉత్పాదకతను పెంచుతుంది. సృజనాత్మకతను ప్రేరేపించి పెట్టుబడులను ఆకర్షిస్తుంది. స్థిరమైన ఆర్థిక వృద్ధికి దోహదం చేస్తుంది.
- సామాజిక న్యాయంపై దృష్టిపెట్టడం వల్ల అభివృద్ధి ప్రయోజనాలు సమానంగా పంపిణీ అవుతాయి. మహిళలు, గిరిజన వర్గాలు, తూర్పు రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకున్న కార్యక్రమాలు చారిత్రక, ప్రాంతీయ అసమానతలను పరిష్కరిస్తాయి.
- సమ్మిళిత అభివృద్ధిని ప్రోత్సహించడం ద్వారా ఈ చర్యలు సామాజిక ఐక్యత, స్థిరత్వాన్ని పెంపొందిస్తాయి. ఇవి దీర్ఘకాలిక శ్రేయస్సుకు అవసరం.

సవాళ్లు, పరిగణనలు

- బడ్జెట్ ప్రతిపాదనలు ప్రతిష్టాత్మకమైనవి, సదుద్దేశంతో కూడుకున్నవి అయినప్పటికీ వాటిని విజయవంతంగా అమలు చేయడానికి పటిష్టమైన పాలన, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం అవసరం.
- కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించుకొని అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చూడటం కీలకం. లీకేజీలు, అవినీతిని నిరోధించేందుకు పారదర్శకత, జవాబుదారీ యంత్రాంగాలను బలోపేతం చేయాలి.
- అదనంగా నైపుణ్య, ఉపాధి కార్యక్రమాల విజయం ప్రైవేటు రంగం చురుకైన భాగస్వామ్యంపై ఆధారపడి ఉంటుంది. పాఠ్యాంశాల రూపకల్పన, ఇంటర్న్‌షిప్‌లు అందించడం, ఉద్యోగావకాశాల కల్పనలో పరిశ్రమల సహకారం చాలా అవసరం.
- ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యానికి అనువైన వాతావరణాన్ని ప్రభుత్వం పెంపొందించాలి. మానవ వనరుల అభివృద్ధిలో పెట్టుబడులు పెట్టడానికి వ్యాపారాలను ప్రోత్సహించాలి.
- కార్మిక మార్కెట్ దృఢత్వం తగినంత మౌలిక సదుపాయాలు లేకపోవడం వంటి నిర్మాణాత్మక సమస్యలను పరిష్కరించడం చాలా ముఖ్యం. లేబర్ మార్కెట్ ఫ్లెక్సిబిలిటీని మెరుగుపరచడం, భౌతిక, డిజిటల్ మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టడం వంటి సంస్కరణలు బడ్జెట్ కార్యక్రమాలకు తోడ్పడతాయి.

ముగింపు, అంచనాలు

- 2024-25 కేంద్ర బడ్జెట్‌లో పేర్కొన్న లక్ష్యాలు, సమగ్ర వ్యూహాలు దేశ సామాజిక ఆర్థిక ముఖచిత్రానికి పరివర్తన మార్గాన్ని సూచిస్తాయి. ఏడు శాతం జీడీపీ వృద్ధిని అంచనా వేయడం ద్వారా లక్షలాది మందిని పేదరికం నుంచి బయటపడేయవచ్చని, దేశవ్యాప్తంగా జీవన ప్రమాణాలు పెరుగుతాయని అంచనా.
- రూ. రెండు లక్షల కోట్ల వ్యయంతో ఉపాధి ఆధారిత ప్రోత్సాహకాలు ఉద్యోగ కల్పనకు ఊతమివ్వనున్నాయి. స్కీమ్ ఎ మొదటిసారి ఉద్యోగులకు రూ.15,000 వేతన సబ్సిడీని అందిస్తుంది. ఇది 2.1 కోట్ల మంది యువతకు ప్రయోజనం చేకూరుస్తుంది.
- స్కీమ్ (బి) 30 లక్షల మంది యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంతో తయారీని లక్ష్యంగా పెట్టుకోగా, స్కీమ్ (సి) యజమానులకు మద్దతు ఇస్తుంది. 50 లక్షల కొత్త ఉద్యోగాలను ప్రోత్సహిస్తుంది. ఈ కార్యక్రమాలు నిరుద్యోగాన్ని తగ్గించి ఉపాధిని క్రమబద్ధీకరించగలవని భావిస్తున్నారు.
- మహిళా కేంద్రీకృత పథకాలకు రూ.3 లక్షల కోట్ల సాధికారతను ప్రోత్సహిస్తాయి. 63,000 గ్రామాలను లక్ష్యంగా చేసుకొని, ఐదుకోట్ల గిరిజన ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ప్రధానమంత్రి జన జాతీయ ఉన్నత్ గ్రామ్ అభియాన్ ప్రత్యేకమైన కమ్యూనిటీ సవాళ్లను పరిష్కరిస్తుంది.

'యోజన' సౌజన్యంతో..

విద్య, ఉద్యోగ సమాచారం

యూనివర్సిటీ కాలేజ్‌లో...

ఢిల్లీలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో రెగ్యులర్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 29
- **పోస్టులు:** జూనియర్ అసిస్టెంట్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 9
- **వెబ్‌సైట్:** www.ucms.ac.in

ఐఐఎంలో..

అమృత్‌సర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 20
- **పోస్టులు:** సీనియర్ మేనేజర్,డిప్యూటీ మేనేజర్, జూనియర్ అసోసియేట్, అసోసియేట్
- **విభాగాలు:** ఎస్టేట్ అండ్ మెయింటెనెన్స్, అడ్మినిస్ట్రేషన్, ప్రోగ్రామ్,ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్, స్టోర్,డిజిటల్ మార్కెటింగ్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 11
- **వెబ్‌సైట్:** www.iimamrits.ac.in

ఇస్రోలో...

ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో) పరిధిలోని హ్యూమన్ స్పేస్ ఫ్లైట్ సెంటర్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 103
- **పోస్టులు:** మెడికల్ ఆఫీసర్, టెక్నికల్ అసిస్టెంట్, సైంటిఫిక్ అసిస్టెంట్, టెక్నీషియన్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 9
- **వెబ్‌సైట్:** www.isro.gov.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ ప్రత్యేకం : కరెంట్ అఫైర్స్, పాలిటీ బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1951లో కార్యాలయ అవసరాల కోసం ఆవిష్కరించిన కంప్యూటర్?

గ్రూప్స్ ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

సెప్టెంబర్ 27 తరువాయి
కంప్యూటర్‌లు, ఐసీటీ



36. కింది వాటిలో సరైనది గుర్తించండి.
1. ఐఐటీ, చెన్నైలో ఏర్పాటైన సూపర్ కంప్యూటర్ VIRGO
2. 91.1 టెరా ఫ్లాప్స్ సామర్థ్యం కలిగిన ఈ సూపర్ కంప్యూటర్‌ను భారతీయ విద్యా సంస్థలకు సంబంధించి వేగవంతమైన సూపర్ కంప్యూటర్‌గా పరిగణిస్తారు
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) పైవేవీ కావు

37. పరమ్ యువ-2కి సంబంధించి సరైనది గుర్తించండి.
1. దీన్ని 2013, ఫిబ్రవరి 8న ఆవిష్కరించారు
2. 524 టెరా ఫ్లాప్స్ సామర్థ్యంతో 2012 నవంబర్‌లో ప్రకటించిన టాప్ 500 సూపర్ కంప్యూటర్ల జాబితాలో 62వ స్థానం పొందింది.
3- 500 టెరా ఫ్లాప్స్ పైగా సామర్థ్యాన్ని సాధించిన మొదటి భారతీయ సూపర్ కంప్యూటర్ పరమ్ యువ-2
ఎ) 1 బి) 1, 3
సి) 2, 3 డి) 1, 2, 3

38. విక్రం-500కి సంబంధించి కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.
1. దీన్ని 2015, జూన్ 26న ప్రొఫెసర్ U.R. రావు ఆవిష్కరించారు
2. దీన్ని ఫిజికల్ రీసెర్చ్ ల్యాబొరెటరీలో స్థాపించారు
3. 100 టెరా ఫ్లాప్స్‌కు పైగా సామర్థ్యం దీని సొంతం
ఎ) 1, 2 బి) 1, 3
సి) 2, 3 డి) పైవన్నీ

39. గరుడ నెట్‌వర్క్‌కు సంబంధించి సరైనవాటిని గుర్తించండి.
1- కంప్యూటర్ మౌలిక వసతులకు సంబంధించి జాతీయ గ్రిడ్‌గా గరుడను పరిగణిస్తారు
2- గరుడ నెట్‌వర్క్ ద్వారా భారతదేశ 17 పట్టణాల్లోని 70 విద్య, పరిశోధనా సంస్థలను అనుసంధానిస్తారు
ఎ) 1, 2 బి) 2, 3
సి) 1, 3 డి) పైవన్నీ

40. C-DACకి సంబంధించి జాతీయ గణన (Computing) సౌకర్యాల దృష్ట్యా సరైన వాటిని గుర్తించండి.
1- National Param Super Computing Facility - Pune
2- C-DAC వారి Tera Scale Super Computing Facility - Bangalore
3- Bio Informatics Resources and Applications Facility - Pune
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

41. కింది వాటిలో Input, Output పరికరంగా పరిగణించేది?
ఎ) Mouse బి) JoyStick
సి) OMR డి) Touch Screen

42. RAM దృష్ట్యా కింది వాటిలో సరికానిది?
ఎ) ఇది ఒక ప్రాథమిక మెమోరీ
బి) ఇది ఒక శాశ్వత మెమోరీ
సి) ఇది ఒక అశాశ్వత మెమోరీ
డి) దీనిలోని సమాచారం శాశ్వతంగా ఉండదు

43. కింది వాటిలో Alan Tuning ప్రమేయం లేనిది?
ఎ) సమాచార నిల్వ సామర్థ్యం కలిగిన మొదటి ప్రోగ్రామ్ కంప్యూటర్‌ను ఇతను రూపొందించాడు
బి) ఆధునిక కంప్యూటర్ల తయారీకి అవసరమైన ప్రాథమిక నియమాలను అందించాడు
సి) సార్వత్రిక గణన యంత్రాలను (Universal Computing Machines) అందించాడు
డి) గణన చేయదగ్గ సంఖ్యలకు సంబంధించి సెమినార్ పేపర్‌ను రూపొందించాడు

44. సాధారణ అవసరాల కోసం ప్రపంచవ్యాప్తంగా మొదటిసారి అందుబాటులోకి వచ్చిన కంప్యూటర్?
ఎ) Marks-1 బి) Baby
సి) Universal Turing Machine
డి) Atanasoff-Berry Computer

45. కింది వాటిలో ఆధునిక కంప్యూటర్ కానిది?
ఎ) Baby బి) Marks-1
సి) LEO-1
డి) Torpedo Data Computer

46. కార్యాలయ అవసరాల కోసం 1951, ఏప్రిల్‌లో ఆవిష్కరించిన కంప్యూటర్?
ఎ) Mark-1
బి) Universal Turing Machine
సి) LEO-1
డి) Torpedo Data Computer

47. జాన్ విన్సెంట్, క్లిఫర్డ్ బెర్రీలు రూపొందించిన మొదటి ఆటోమేటిక్ ఎలక్ట్రానిక్ డిజిటల్ కంప్యూటర్?
ఎ) Z3 బి) Mark-1
సి) Atansoff-Berry Computer
డి) LEO-1

48. శూన్య నాళికలకు (Vacuum tubes) బదులు ట్రాన్సిస్టర్ల వినియోగం ఏ సంవత్సరం నుంచి కంప్యూటర్లలో కనపడుతుంది?
ఎ) 1955 బి) 1947
సి) 1951 డి) 1950

49. కింది వాటిలో డిజిటల్ కంప్యూటర్ కానిది?
ఎ) LEO-1
బి) Torpedo Data Computer
సి) Z2 డి) Z3

50. కింది వాటిలో మైక్రో కంప్యూటర్ కానిది?
ఎ) Smart Phone
బి) Tablet సి) HP-9000
డి) Notebook

51. IBM-17 అనేది?
ఎ) Micro Computer
బి) Mini Computer
సి) MainFrame Computer
డి) Super Computer

52. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
ఎ) Micro Computer- Tablet
బి) Mini Computer-HP 9000
సి) Mainframe Computer- IBM 370
డి) Super Computer - Siddhartha

53. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి.
ఎ) Cray-1- seymour Cray
బి) Param-C-DAC, Pune
సి) SAGA- ISRO
డి) EKA- Physical Research Laboratory

54. అనుపమ్ అనే సూపర్ కంప్యూటర్‌ను అభివృద్ధి చేసింది?
ఎ) BhaBha Atomic Research Centre
బి) ISRO
సి) Physical Research Laboratory డి) C-DAC

55. CD-ROMను రూపొందించింది?
ఎ) Ted Hoff బి) Philips
సి) Stanley Mazor
డి) Jack Kilby

56. ప్రపంచ మొదటి Dot Matrix Printerను రూపొందించింది?
ఎ) IBM బి) HP
సి) Intel డి) బి, సి

57. కింది వాటిలో ఏ ఆవిష్కరణతో డిజిటల్ ఎలక్ట్రానిక్ కంప్యూటర్ల తయారీ సులభమైంది?
ఎ) పంచ్ కార్డులు
బి) శూన్య నాళికలు
సి) నానో నాళికలు
డి) సమీకృత వలయాలు

58. ROM అనేది?
ఎ) గౌణ మెమరీ
బి) అశాశ్వత మెమరీ
సి) శాశ్వత మెమరీ
డి) బాహ్య మెమరీ

59. Mouseను కనుగొన్నది?
ఎ) Douglas Engelbrat
బి) Erhard సి) Atherton
డి) Bertram Raphael

60. BASIC languageని అభివృద్ధి చేసింది?
ఎ) John Kemeny, Thomas Kurtz
బి) John Kemeny, Eckert
సి) Erhard, Thomas Kurtz
డి) Gates, Paul Allen

61. UNIVAC-1 అనే మొదటి వాణిజ్యపర కంప్యూటర్‌ను కనుగొన్నది?
ఎ) Presper Eckert, John Mauchly
బి) Gates, Paul Allen
సి) Erhard, Thomas Kurtz
డి) Lee De Forest, Hollerith

62. IBMని స్థాపించింది?
ఎ) Herman Hollerith
బి) John Henry Patterson
సి) Thomas J Watson
డి) Presper Eckert

63. Automated Teller Machines (ATM) ను కనుగొన్నది?
ఎ) Intel బి) IBM
సి) HP డి) Microsoft

64. IBM సంస్థను స్వాధీనం చేసుకొంది?
ఎ) Motorola బి) HP
సి) Lenovo డి) Microsoft

65. Difference Engineను 1786లో రూపొందించింది?
ఎ) Charles Babbage
బి) John Napier
సి) Blaise Pascal
డి) John H Mullar

66. ఆయా సామాజిక మాధ్యమాలను వాటి ఆవిష్కర్తల ఆధారంగా సరిగా జతపరచనిది గుర్తించండి.
ఎ) ఫేస్‌బుక్-మార్క్ జుకర్ బర్గ్
బి) వాట్సప్- జాన్ కౌమ్, బ్రయాన్ ఆక్టన్
సి) ట్విట్టర్- జాక్ డోర్సీ, నోవా గ్లాస్, బిజ్‌స్టోన్
డి) టెలిగ్రాం- కెవిన్, భారతీ మిట్టల్

67. అంతర్జాలపు SMSగా దేన్ని పరిగణిస్తారు?
ఎ) Whatsapp బి) Twitter(x)
సి) Facebook డి) Hike

68. కింది వాటిలో క్లౌడ్ ఆధారిత మెసేజింగ్ సర్వీస్?
ఎ) Hike బి) Telegram
సి) Whatsapp డి) Twitter(x)

69. ఆయా సామాజిక మాధ్యమాలను, వాటి ప్రధాన కార్యాలయాలతో సరిగా జతపరచనిది?
ఎ) Facebook-California
బి) Telegram-Berlin
సి) Whatsapp-Japan
డి) Twitter(X)-SanFransisco

70. Trojan Horse అనేది?
ఎ) Social Messaging Site
బి) Malicious Computer Programme
సి) Nigerian Prince e-mail
డి) Phishing Mail

జవాబులు

36.సి	37.డి	38.డి	39.బి
40.ఎ	41.డి	42.బి	43.ఎ
44.ఎ	45.డి	46.సి	47.సి
48.ఎ	49.ఎ	50.సి	51.బి
52.డి	53.డి	54.ఎ	55.బి
56.ఎ	57.బి	58.సి	59.ఎ
60.ఎ	61.ఎ	62.ఎ	63.బి
64.సి	65.డి	66.డి	67.బి
68.బి	69.సి	70.బి	

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

అలీనోద్యమ కూటమి (నాన్ అలైన్డ్ మూవ్‌మెంట్ - NAM)

మీకు తెలుసా

- దీన్ని 1961లో ప్రారంభించారు. 120 సభ్యదేశాలున్నాయి.
- రెండో ప్రపంచయుద్ధం అనంతరం కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు అగ్రరాజ్యాల పెత్తనానికి తలొగ్గకుండా తమ స్వాతంత్ర్యం, సమానత్వం, సాంఘిక న్యాయం కోసం అలీనోద్యమ కూటమి ఏర్పాటయ్యింది.
- అలీన విధానం అనే పదాన్ని మొదట ఉపయోగించిన వ్యక్తి జవహర్‌లాల్ నెహ్రూ.
- 1955లో బాండుంగ్‌లో జరిగిన సమావేశం దీనికి పునాది. అలీన విధానం అంటే తటస్థ విధానం. ఈ ఉద్యమ ఏర్పాటుకు కృషి చేసిన వారు
1. నెహ్రూ (భారత్)
2. జోసెఫ్ టిటో (యుగోస్లేవియా)
3. అబ్దుల్ నాజర్ (ఈజిప్ట్)
4. సుకర్నో (ఇండోనేషియా)
- నామ్ మొదటి సమావేశం 1961లో బెల్‌గ్రేడ్‌లో జరిగింది. ఈ సమావేశానికి 25 దేశాలు హాజరయ్యాయి.
- నామ్ ప్రతి మూడు సంవత్సరాలకు ఒక సారి సమావేశం అవుతుంది. 17వ నామ్ సదస్సు 2016, సెప్టెంబర్ 17, 18 తేదీల్లో వెనెజులాలోని మార్గరెటా ఐలాండ్‌లో జరిగింది
- 2016 నామ్ సదస్సుకు భారత్ నుంచి హాజరైన వారు హమీద్ అన్సారీ (ఉపరాష్ట్రపతి)
- 18వ అలీనోద్యమ శిఖరాగ్ర సదస్సు 2019, అక్టోబర్ 25, 26 తేదీల్లో అజర్‌బైజాన్‌లోని బాకు నగరంలో జరిగింది.